TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 49

తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com
EVENING EDITION

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | బుధవారం 29 మే 2024 | పేజీలు 4

# ఎమ్మెల్యేపై ఎందుకింత అక్కసు?

వాస్తవాలు తెలుసుకోకుండానే కథనాలు

విషం కక్కుతున్న కొన్ని లోకల్ మీడియా సంస్థలు

సోషల్ మీడియాలోనూ కావాలనే వ్యతిరేక ప్రచారం

చేస్తున్న అభివృద్ధిని పట్టించుకోని వైనం

పీఏ, పీఆర్వోలను కార్నర్ చేస్తూ కవ్వంపల్లిపై ఆరోపణలు

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

"నగరానికి ఆనుకొని ఉన్న నియోజకవర్గం అది. దళిత సామాజికవర్గానికి రిజర్వ్‌డ్ అయిన ఆ నియోజకవర్గం నుంచి ఓ డాక్టర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇంతవరకు ఆయనపై ఎలాంటి అవినీతి మరక లేకున్నా.. కొన్ని లోకల్ మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో పెచ్చుమీరి ప్రవర్తిస్తున్నాయి. ఏకంగా వ్యతిరేక వార్తలు వడ్డిస్తూ ఆయనను టార్గెట్ చేస్తున్నాయి. ఆధారాలు లేకున్నా ఇష్టారాజ్యంగా ఆరోపణలు రాస్తూ ఆయన ఈమేజీని డ్యామేజీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వైద్యుడిగా అందరికి సుపరిచితుడైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై రోజుకో వార్త వెలుగుచూస్తుండడం గమనార్హం. పీఏ, పీఆర్వో, అనుచరులు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని అది చేశారు.. ఇది చేశారంటూ ఆధారాలు లేని కథనాలను వడ్డిస్తున్నారు. కనీస ఆధారాలు చూపించకుండా తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారు. ఇంతలా వ్యతిరేక ప్రచారానికి దిగిన వీరు.. మరి ఆయన చేస్తున్న అభివృద్ధిని మాత్రం చూపడం లేదు. దళిత ఎమ్మెల్యే కావడం వల్లే ఆయనపై వీరికి ఇంత కోపమా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

2






## డీసీసీ ప్రెసిడెంట్‌గానూ క్లీన్ ఈమేజ్

కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికలకు ముందునుచే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కానీ.. డీసీసీ ప్రెసిడెంట్‌గానూ ఆయనపై ఎలాంటి ఆరోపణలు ఉన్నారు. డాక్టర్‌గా నిత్యం ప్రజలకు సేవలందించడమే కాకుండా పార్టీ పరంగానూ అభివృద్ధికి కృషి చేశారు. ఇప్పటికీ ఆయనకు వైట్ పేపర్ వంటి క్లీన్ ఈమేజీనే ఉంది. అలాంటి నాయకుడిపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అవినీతికి పాల్పడిన నేతలు ఇప్పుడు టార్గెట్ చేస్తూ వస్తున్నారు. అక్రమాలను ప్రశ్నించినందుకు.. అక్రమ కట్టడాలను కూల్చివేయిస్తున్నందుకు.. తమ నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు తావు ఉండొద్దని ఆదేశించినందుకు.. ఇలా కార్నర్ చేస్తున్నారు. ఓ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గం బాగుండాలని కోరుకోవడం ఆయన తప్పా..? రాష్ట్రంలో తన నియోజకవర్గం ఆదర్శంగా ఉండాలని తపించడం ఆయన తప్పా..? ప్రజల కష్టసుఖాల్లో తోడవ్వాలని అనుకోవడం ఆయన తప్పా..? అని ఆయన అనుచరులు వాపోతున్నారు.

## ఫోన్ ట్యాపింగ్

మరోవైపు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సత్యనారాయణ ఫోన్‌ను ట్యాపింగ్ చేసినట్లు నిందితులు ఇప్పటికే ఒప్పుకున్నారు. తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని చాలా బాధపడ్డానని ఈ మేరకు ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్?తో మాజీ ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీష్ రావు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని దుయ్యబట్టారు. తన ఫోన్ ట్యాపింగ్ చేయడానికి తానేమైనా తీవ్రవాదినా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వలన తనకు అత్యంత దగ్గరి వ్యక్తి, తన పర్సనల్ అసిస్టెంట్‌ని దూరం చేసుకున్నట్లు చెప్పారు."

# ఎమ్మెల్యేపై ఎందుకింత అక్కసు..?

**వాస్తవాలు తెలుసుకోకుండానే కథనాలు**

**విషం కక్కుతున్న కొన్ని లోకల్ మీడియా సంస్థలు**

**సోషల్ మీడియాలోనూ కావాలనే వ్యతిరేక ప్రచారం**

**చేస్తున్న అభివృద్ధిని పట్టించుకోని వైనం**

**పీఏ, పీఆర్వోలను కార్నర్ చేస్తూ కవ్వంపల్లిపై ఆరోపణలు**

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

నగరానికి ఆనుకొని ఉన్న నియోజకవర్గం అది. దళిత సామాజికవర్గానికి రిజర్వ్‌డ్ అయిన ఆ నియోజకవర్గం నుంచి ఓ డాక్టర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇంతవరకు ఆయనపై ఎలాంటి అవినీతి మరక లేకున్నా.. కొన్ని లోకల్ మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో పెచ్చుమీరి ప్రవర్తిస్తున్నాయి. ఏకంగా వ్యతిరేక వార్తలు వడ్డిస్తూ ఆయనను టార్గెట్ చేస్తున్నాయి. ఆధారాలు లేకున్నా ఇష్టారాజ్యంగా ఆరోపణలు రాస్తూ ఆయన ఈమేజీని డ్యామేజీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వైద్యుడిగా అందరికి సుపరిచితుడైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై రోజుకో వార్త వెలుగుచూస్తుండడం గమనార్హం. పీఏ, పీఆర్వో, అనుచరులు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని అది చేశారు.. ఇది చేశారంటూ ఆధారాలు లేని కథనాలను వడ్డిస్తున్నారు. కనీస ఆధారాలు చూపించకుండా తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారు. ఇంతలా వ్యతిరేక ప్రచారానికి దిగిన వీరు.. మరి ఆయన చేస్తున్న అభివృద్ధిని మాత్రం చూపడం లేదు. దళిత ఎమ్మెల్యే కావడం వల్లే ఆయనపై వీరికి ఇంత కోపమా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## పోటీపడి గెలుపు సాధించి..

2023 అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూరు ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొందారు. 2009లో పీఆర్పీ నుంచి, 2014లో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఒకసారి ఆరెపల్లి మోహన్‌పై, మరోసారి రసమయి బాలకిషన్‌పై ఆయన ఓడిపోయారు. అయితే.. ఈ సారి వారిద్దరినీ ఓడించి విజయం సాధించారు. ప్రస్తుతం కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడిగానూ కవ్వంపల్లి సత్యనారాయణ పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు 64,408 ఓట్లు పోలవ్వగా, బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్‌కు 14,879 ఓట్లు పోలయ్యాయి. 96,773 ఓట్లు సాధించిన కవ్వంపల్లి 32,365 ఓట్ల మెజార్టీతో రసమయిపై విజయం సాధించారు.

## తెలుసుకోకుండానే అసత్య ప్రచారాలు..

కవ్వంపల్లి ఎమ్మెల్యేగా గెలుపు సాధించనప్పటి నుంచే కొంత మంది మీడియా మేనేజ్‌మెంట్లు, సోషల్ మీడియా నిర్వాహకులు ఆయనపై విమర్శల ఎక్కు పెట్టారు. ఆయన గెలిచినప్పటి నుంచి కావాలని నెగెటివ్ వార్తలు స్ప్రెడ్ చేయడం చేస్తున్నారు. కొంత మీడియా అండ్ సోషల్ మీడియాలో తమ ఇష్టాను సారంగా వార్తలను పబ్లిష్ చేస్తున్నారు. షాడో ఎమ్మెల్యేలు అంటూ.. కబ్జాలు అంటూ.. వసూళ్లు అంటూ.. ఏవేవో రాసేస్తూ ఏదో సాధించినట్లుగా సంబరపడుతున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. తనపై కావాలనే అపోజిషన్ వాళ్లు ఇలాంటి తప్పుడు వార్తలు రాయిస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చాలా సందర్భాల్లోనూ ఖండించారు. అయినా కూడా.. కొందరు పనికట్టుకొని మరీ అవాస్తవాలను ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

## అభివృద్ధి కనిపించడం లేదా..?

కవ్వంపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి నిత్యం ఆయన ప్రజల్లోనే ఉంటున్నారు. ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజలతో మమేకం అవుతూనే ఉన్నారు. సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నారు. ఆయన ఎమ్మెల్యే అయిన వెంటనే బెజ్జంకికి సంబంధించి గుండారంలో 33 ఎకరాలు ఓ వ్యక్తి కబ్జా చేస్తే కొట్లాడి ప్రభుత్వానికి స్వాధీనం చేయించారు. తిమ్మాపూర్‌లోని మాజీ జడ్పీటీసీకి సంబంధించిన అసైన్డ్ ల్యాండులో ఉన్న అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయించారు. దానిని దృష్టిలో పెట్టుకొని కావాలనే విషప్రచారం చేస్తున్నారు. అలాగే.. ఇల్లంతకుంటలో కాలువ నిర్మాణం కావాలంటే సొంత డబ్బులతో పనులు చేపించారు. సొంత డబ్బుతో సాగునీటి సమస్యను తీర్చారు. ఈ మండలంలోని చాలా గ్రామాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే.. సాగునీటి సరఫరాలో పక్క జిల్లాకు చెందిన రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడమే ఈ సమస్యకు కారణం. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం విఠలాపూర్ గ్రామ రైతులు రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ నుంచి ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు విఠలాపూర్ రైతులు అడ్డు చెబుతున్నారు. తమ భూముల నుంచి నీటి సరఫరా చేయడాన్ని అక్కడి రైతులు ససేమిరా ఒప్పుకోవడం లేదు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విఠలాపూర్ గ్రామానికి వెళ్లి రైతులతో చర్చించి ఒప్పించారు. ఇందుకోసం ఆ రైతులకు పరిహారంగా తన సొంత డబ్బు లక్ష రూపాయలు అందజేశారు. దీంతో రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ నుంచి ఇల్లంతకుంట మండలానికి నీటి సరఫరాకు మార్గం సుగమం అయింది. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. కానీ.. వీటిపై మాత్రం ఎందులోనూ కథనాలు రాలేదు. ఎంతసేపూ ఆయనను బదనాం చేయాలనే ఆలోచనలతో ముందుకు సాగుతున్నట్లుగా తెలుస్తోంది. అనుచరులు, పీఏల పేర్లు చెప్పి ఎమ్మెల్యేపై అభాండాలు మోపుతున్నారు.

## డీసీసీ ప్రెసిడెంట్‌గానూ క్లీన్ ఈమేజ్

కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికలకు ముందునుచే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కానీ.. డీసీసీ ప్రెసిడెంట్‌గానూ ఆయనపై ఎలాంటి ఆరోపణలు ఉన్నారు. డాక్టర్‌గా నిత్యం ప్రజలకు సేవలందించడమే కాకుండా పార్టీ పరంగానూ అభివృద్ధికి కృషి చేశారు. ఇప్పటికీ ఆయనకు వైట్ పేపర్ వంటి క్లీన్ ఈమేజీనే ఉంది. అలాంటి నాయకుడిపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అవినీతికి పాల్పడిన నేతలు ఇప్పుడు టార్గెట్ చేస్తూ వస్తున్నారు. అక్రమాలను



ప్రశ్నించినందుకు.. అక్రమ కట్టడాలను కూల్చివేయిస్తున్నందుకు.. తమ నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు తావు ఉండొద్దని ఆదేశించినందుకు.. ఇలా కార్నర్ చేస్తున్నారు. ఓ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గం బాగుండాలని కోరుకోవడం ఆయన తప్పా..? రాష్ట్రంలో తన నియోజకవర్గం ఆదర్శంగా ఉండాలని తపించడం ఆయన తప్పా..? ప్రజల కష్టసుఖాల్లో తోడవ్వాలని అనుకోవడం ఆయన తప్పా..? అని ఆయన అనుచరులు వాపోతున్నారు.

## ఫోన్ ట్యాపింగ్

మరోవైపు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సత్యనారాయణ ఫోన్‌ను ట్యాపింగ్ చేసినట్లు నిందితులు ఇప్పటికే ఒప్పుకున్నారు. తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని చాలా బాధపడ్డానని ఈ మేరకు ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్?తో మాజీ ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీష్ రావు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని దుయ్యబట్టారు. తన ఫోన్ ట్యాపింగ్ చేయడానికి తానేమైనా తీవ్రవాదినా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వలన తనకు అత్యంత దగ్గరి వ్యక్తి, తన పర్సనల్ అసిస్టెంట్‌ని దూరం చేసుకున్నట్లు చెప్పారు.



కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాష్ట్ర చిహ్నం తుదిరూపుపై సీఎం రేవంత్ సమీక్ష

తెలంగాణ రాష్ట్ర చిహ్నం తుదిరూపుపై సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొ.కోదండరాం, కళాకారులు రుద్ర రాజేశం తదితరులతో ఆయన భేటీ అయ్యారు. పోరాటం, త్యాగాలను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.



**చరిత్రలో ఈ రోజు మే 29 (బుధవారం)**

## సంఘటనలు

**1947** :రెవరెండ్ జెనె రోబిన్సన్ అనే హిజ్రాని, అమెరికా లోని ఆంగ్లికన్ శాఖకు చెందిన, ఎపిస్కోపల్ చర్చి, బిషప్ గా 2003 ఆగస్టు 3 నాడు నియమించింది. ఈ నియామకానికి, ప్రపంచవ్యాప్తంగా, మత పెద్దలు నిరసనలు తెలియచేసారు. 2003 ఆగస్టు 5 లో ఈ నియామకం అంగీకరించబడింది.

**1953**: టెన్సింగ్ నార్కే, ఎడ్మండ్ హిల్లరీ లు ఎవరెస్టు పర్వతాన్ని మొదటిసారి గా ఎక్కారు. ఈ రోజును టెన్సింగ్ నార్కె తన జన్మదినంగా స్వీకరించాడు.

## జననాలు

**1900**: బి.ఎస్.మాధవరావు, భౌతిక శాస్త్రవేత్త. (మ.1987)

**1903**: బాబ్ హోప్, ప్రపంచ పేరొందిన హాస్యజీవి. (మ.2003)

**1906**: కదూర్ వెంకటలక్ష్మమ్మ, మైసూరు రాజాస్థానానికి చెందిన సుప్రసిద్ధ భరతనాట్య నర్తకి. పద్మభూషణ్ గ్రహీత. (మ.2002)

**1917**: జాన్ ఎఫ్ కెనడి, అమెరికా సంయుక్త రాష్ట్రాలకు 35వ అధ్యక్షుడు. (మ.1963)

**1925**: భండారు సదాశివరావు, రచయిత, సంపాదకుడు, ఆర్.ఎస్.ఎస్. ప్రచారకుడు. (మ.2010)

**1944**: ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, కవి, సంపాదకుడు.

**1947**: రెవరెండ్ జెనె రోబిన్సన్ అనే హిజ్రా, (అమెరికా లోని ఆంగ్లికన్ శాఖకు చెందిన బిషప్).

**1952**: అంబరీష్, కన్నడ చలన చిత్రనటుడు, మాజీ కేంద్రమంత్రి. (మ.2018)

**1980**: ఉష (గాయని), తెలుగు నేపథ్య గాయని.

## మరణాలు

**1829**: హంఫ్రీ దేవీ, రసాయన శాస్త్రవేత్త. (జ.1778)

**1928**: కల్లూరి వేంకట రామశాస్త్రి, తెలుగు కవి. వీరి కీర్తి జ్యోతిని శాశ్వత స్థితిలో ప్రకాశింపజేయు రచన బాలవ్యాకరణ గుప్తార్థ ప్రకాశిక. (జ.1857)

**1964**: వఝల సీతారామ శాస్త్రి, ప్రముఖ భాషా శాస్త్రవేత్త, సాహిత్య విమర్శకుడు, జ్యోతిష శాస్త్రపండితుడు. (జ.1878)

**1972**: పృథ్వీరాజ్ కపూర్, హిందీ సినిమానటుడు. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత. (జ.1906)

**1975**: నూతలపాటి గంగాధరం, కవి, విమర్శకుడు. (జ.1939)

**1987**: పి.పుల్లయ్య, మొదటి తరానికి చెందిన తెలుగు సినిమా దర్శకుడు, నిర్మాత. (జ.1911)

**1987**: చరణ్ సింగ్, భారత దేశ 5 వ ప్రధానమంత్రి. (జ.1902)

**1994**: అరిక్ హునేకర్, తూర్పు జర్మనీ మాజీ అధినేత.

**1996**: వైద్యుల చంద్రశేఖరం, బహురూపధారణ అనే ప్రక్రియను ప్రవేశపెట్టిన రంగస్థల నటుడు. (జ.1904)

**2018**: ముక్తా శ్రీనివాసన్, భారతీయ చలనచిత్ర నిర్మాత, దర్శకుడు. (జ.1929)

**2019**: ఇంద్రగంటి శ్రీకాంత శర్మ తెలుగు కవి, రచయిత, ఆకాశవాణి కళాకారుడు. (జ.1944)

**జాతీయ/అంతర్జాతీయ దినోత్సవాలు**

- మౌంట్ ఎవరెస్టు దినోత్సవం.
- అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవం.
- ప్రపంచ జీర్ణ ఆరోగ్యం దినం.

**సేకరణ : బూట్ల సూర్య ప్రకాష్ బెజ్జంకి**

# బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ పట్టణ పరిధిలోని కొనాయపల్లిలో లక్కామారు మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి, పాడి పంటలతో ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.



**తెలుసుకుందాం (తెలుగు తోటలో పండిన విజ్ఞానకణికలు.. వైకుంఠపాళి)**

*కేవలం నాలుగు గవ్వలతో మూడో నాలుగో చింత పిక్కలతో (ఆడేవాళ్ళ సంఖ్యను బట్టి) జీవితాన్ని ఆస్వాదించగలిగే, అనుభవించగలిగే, ఎదిరించగలిగే ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇచ్చే ఈ ఆట తెలుగు వారి సృష్టి. తెలుగు సంస్కృతిలో పుత్రకామేష్టి. ఇందులో 11 వరుసలుంటాయి. ఒక్కో వరుసలో 11 గడులుంటాయి. మొత్తం 121 గడులు పూర్తయ్యాక 11 గడులలో 'పరమపదసోపానపటము' అక్షరాలు రాసి ఉంటాయి. ఆ పైన 'ధరసింహాసనమైనభంబు గొడుగై తద్దేవత భృతులై.. సిరిభార్యామణియై' అన్నట్లుగా పదిమంది దివ్య పురుషుల మధ్యలో శ్రీ మహావిష్ణువు కొలువై ఉంటాడు. చివరకు చేరుకోవల్సిన స్థానం అది. అక్కడకు చేరుకొనే వరకు (జీవితమనే) ఆట ఆడుతూ ఉండవలసిందే. ఈలోగా ఒకటి నుంచి 121 వరకు ఎక్కుతూ దిగుతూనే ఉండాలి. పడుతూ లేస్తూనే ఉండాలి. అంటే పరమపదాన్ని చేరుకునే వరకు ఈ జనన మరణ సంసార చక్రంలో పడుతూ లేస్తూ ఉండటం తప్పదని హెచ్చరిక. పదకొండు అంటే సంస్కృతంలో ఏకాదశి. ఏకాదశీవ్రతం భారతీయులందరికీ ఆచరణీయం. ఏకాదశి మహా పర్వదినం. ఆ రోజు ఉపవాసం, జాగరణ, దైవస్మరణం అనే మూడూ తప్పని సరి. అలా 11 ఏళ్ళు వరుసగా ఏకాదశీ వ్రతం చేస్తే పరమపదం చేరుకోవచ్చునేది పురాణ కథనం. అయితే ఇదంతా ఆధ్యాత్మికం. గెలుపోటములు మానసికానుభూతులు. పరమపదం చేరుకోవడం ఆధ్యాత్మిక పరమార్థం. ఇదొక రకంగా అరచేతిలో వైకుంఠం. ఇందులో గొప్ప వ్యక్తిత్వ వికాస సూత్రాలున్నాయి. నీ ఉన్నతి నీ చేతిలోనే ఉందని చెప్పడం. గవ్వలతో గెలవగలవని జీవితం కోసం 'రవ్వ' పెట్టుకోవద్దని ఉపదేశం.*

ఇందులో చాలా గళ్ళలో ఏదో ఒక బొమ్మ, దానికో పేరు ఖచ్చితంగా ఉంటాయి. కొన్ని గళ్ళు అడ్డంగా దాటేస్తూ నిచ్చెనలు ఊరిస్తాయి. కొన్ని గళ్ళు అమాంతం దించేస్తూ ఉంటాయి. అంతలో ఉత్సాహం అంతలోనే నిరుత్సాహం. అంతిమంగా ద్వంద్వాతీతమైన పరమశాంతి. ఇదీ ఆట నడిచేతీరు. ఈ ఆటలో పాములు, నిచ్చెనల గడుల్లోని పేర్లను నిశితంగా పరిశీలిస్తే అద్భుత రహస్యాలు కనిపిస్తాయి. ఉదాహరణకు 75వ గడిలో ఒక పాము తల దగ్గర కర్కోటకుడు అని రాసి ఉంటుంది. దాని తోక 10వ గడిలోకి పాకుతుంది. అక్కడ పంది బొమ్మ ఉంటుంది. పాము కరవడం వల్ల కిందికి రావడం అనేది పైకి కనిపించే విషయం. జీవితంలో కర్కోటకంగా వ్యవహరిస్తే వచ్చే జన్మలో పందైపుడతావనేది ఆధ్యాత్మిక హెచ్చరిక. పందిలా హీనంగా చూస్తారనేది వ్యక్తిత్వ పాఠం.

*అలాగే 55వ గడిలో ఒక పాము తల ఉంది దుర్యోధనుడు అని రాసి ఉంటుంది. దాని తోక 12 వ గడిలోకి పాకుతుంది. 43 గడులు కిందికి జారిపోవడం పైకి కనిపించే ఓటమి. దుర్యోధనుడు అసూయకు ప్రతిరూపం. దాని వల్లే కురు వంశ క్షయం. అలానే.. మనమూ అసూయపడితే జీవితం నరకప్రాయమవుతుందని, సుఖ శాంతులు నశిస్తాయని హెచ్చరిక. పాముల అమరిక ఇంత అర్థవంతంగా ఉంటే నిచ్చెనల ఏర్పాటు మరింత పరమార్థ బోధకంగా ఉంటుంది. 63వ గడిలో ఒక నిచ్చెన అడుగు భాగం ఉంటుంది. అక్కడ భక్తి అని రాసి ఉంటుంది. ఒక భక్తుని బొమ్మ ఉంటుంది. దాని కొస 83వ గడి వరకూ సాగుతుంది. అక్కడ బ్రహ్మలోకం అని రాసి ఉంటుంది. బ్రహ్మదేవుని చిత్రం ఉంటుంది. భక్తిగా ఉండటమే బ్రహ్మలోకానికి చేరే ఉపాయమన్నది పరమైతే..ఏ పనైనా దాని మీద భక్తితో చేస్తేనే మంచి ఫలితాలొస్తాయన్నది ఇహం.*

అలాగే 65వ గడిలో ఒక నిచ్చెన మొదలు ఉంటుంది. అక్కడ చిత్తశుద్ధి అని ఉంటుంది. దాని కొస 105వ గడిలో ఉంటుంది. అక్కడ మహాలోకం అని ఉంటుంది. మొత్తం వైకుంఠపాళిలో ఇదే పెద్ద నిచ్చెన. 40 గడులు అమాంతం ఎగబాకవచ్చు. ఇదంతా పైకి ఆశ పెట్టే విధానం. చిత్తశుద్ధి ఉంటే మహాలోకాలు నీకోసం ఎదురుచూస్తూ ఉంటాయని అంతరార్థం. లోకంలో మహానుభావుడిగా కీర్తిపొందుతారని విశేషార్థం. ఏ చిత్తశుద్ధి కొరవడటం వల్ల ఇవాళ దేశం అవినీతి ఊబిలో కూరుకుపోయిందో అటువంటి చిత్తశుద్ధి ప్రాధాన్యాన్ని చిన్నతనంలోనే పిల్లలకు ఆటల రూపంలో నేర్పిన ఏకైక జాతి మన తెలుగుజాతి.



*ఇంత గొప్ప విషయాన్ని చెబుతూనే చెంతనే పొంచి ఉన్న ముప్పును గుర్తించి జాగ్రత్త పడమనడం ఈ ఆట ప్రత్యేకత. సాధారణంగా 105వ గడి వరకు రాగానే ఆటగాడికి కొంచెం గర్వం వస్తుంది. ఇంక 16 గడులు దాటితే పండిపోయినట్లే కదా అనుకుంటాడు. అక్కడే ఎదురవుతుంది పెద్ద ప్రమాదం. 106వ గడిలో అరుకాషుడు అనే అతి పెద్ద సర్పం ఉంటుంది. దాని నోట్లో పడితే అమాంతం కిందికి జారి మొదటి గడిలోకి అంటే కోతి లోకి వచ్చి పడతాడు. అంటే ప్రముఖుణ్ణి (సెలబ్రిటీ) అయ్యాను కదా అని గర్వించి ఒక్క పొరపాటు (ఒకటి వెయ్యడం)చేసినా మళ్ళీ ఆట మొదటికి రావడం ఖాయం అని హెచ్చరించడం అన్నమాట. పైగా వైకుంఠపాళి పరిభాషలో ఒకటిని గుడ్డి అంటారు. అంటే ఎంత పెద్ద స్థానంలో ఉన్నా గర్వించి ఒక్క గుడ్డి పనిచేసినా మళ్ళీ కిందకి జారిపోవడం తప్పదని చెప్పడం.*

ఇంత జరిగినా ఆట మానకూడని పరిస్థితి ఇందులో విచిత్రమైన విషయం. ఒకడు పెద్దపాము నోట్లో పడినా ఇంకొకడు ఇంకా పడలేదు కాబట్టి అతను ఇతన్ని ఆడమని ప్రోత్సహిస్తాడు. ప్రత్యర్థిని సైతం బాగా ఆడమని ప్రోత్సహించే ఏకైక క్రీడ బహుశా వైకుంఠపాళీయే నేమో! ఇంతకీ చివరిదైనా చిన్నది కాని విషయం మరొకటుంది. చివర 121 వ గడిలో కూడా ఒక పాము ఉంటుంది. దానిపేరు అహంకారం. దానితోక 99 వ గడిలోకి ఉంటుంది. అంటే 106 లో అరుకాషుణ్ణి దాటినా, 115లో వైకుంఠంలో ప్రవేశించినా, 117లో కైలాసంలో దివ్యానుభూతి పొందినా చివరలో 121 లో అహంకారానికి లోనయితే తిరిగి రాక్షస జన్మ తప్పదు అని హెచ్చరిక. బ్రహ్మరుద్రాది దేవతల్ని తపస్సులతో ప్రసన్నం చేసుకొని మహాభోగాలు అనుభవించి లోకాలన్నీ జయించిన హిరణ్యకశిప, రావణాసురాది వీరులు చివరకు రాక్షసులై దుర్మరణం పాలుకావడానికి ఈ అహంకారమే కారణం కదా! అంతిమంగా అహంకారం, మమకారం అనే రెండిటినీ జయించినవాడే పరమపదం చేరుకోగలడని సారాంశం.

**జీవితమే ఒక వైకుంఠపాళి**
**నిజం తెలుసుకో భాయి!**
**ఎగరేసే నిచ్చెనలే కాదు**
**పడదోసే పాములు ఉంటాయి**
**చిరునవ్వులతో విషవలయాలను**
**ఛేదించి ముందుకు పోవోయి.**

ఈ చలనచిత్రగీతం ఒక ప్రాచీన శ్లోకంలా, ఒక ప్రబంధ పద్యంలా, ఒక భావకవితలా, ఒక అభ్యుదయ గేయంలా ఎప్పుడూ తెలుగువారి చెవుల్లో మారుమోగుతూ గెలుపుకోసం వెన్ను తడుతూనే ఉంటుంది.

**సేకరణ : బూట్ల సూర్య ప్రకాష్ బెజ్జంకి**

# నకిలీ విత్తనాలపై అవగాహన ఏది..?


**ప్రభుత్వం పట్టుబట్టి చెబుతున్నా పట్టించుకోని అధికారులు**

**తూతూ మంత్రంగా షాపుల్లో తనిఖీ..?**

**రైతన్నలకు భరోసా కల్పించడంలో అధికారులు విఫలం**

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)**

నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలో.. అసలైన విత్తనాలను ఎలా గుర్తించాలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు రామడుగు మండలంలో చోటుచేసుకుంది. నకిలీ విత్తనాలపై పైఅధికారుల నుంచి ఒత్తిడి రావడంతో తూతూ మంత్రంగా ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు చేపట్టి చేతులు దులుపుతున్నారే తప్ప మరి విత్తనాలపై అవగాహన కల్పించడం లేదని రామడుగు మండలంలో రైతాంగం అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. సీజన్ను క్యాష్ చేసేందుకు కొంతమంది డీలర్లు ఫర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టేందుకు సన్నాహాలు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. దీనికి తోడు నకిలీ విత్తనాల బెడద ఎక్కడ ఉంటుందో ఆ సమాచారం రైతులకంటే వ్యవసాయ శాఖ అధికారులకు ఎక్కువ తెలుసు. నకిలీలు రంగప్రవేశం చేయాలన్న నకిలీల మాటున నాలుగు పైసలు హొగేయాలన్నా వాటి మూలాలు అధికారులకే ఎక్కువ తెలుసు.





**పట్టుబట్టి చెబుతున్నా పట్టించుకోని అధికారులు**

నకిలీ విత్తనాలను క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి ఏ విధంగా ఏవి నకిలీవో అధికారులు, పోలీసులు ఇతర శాఖల అధికారులను ఒక టీం గా ఏర్పడి ఈ నకిలీ బెడద అరికట్టేందుకు మానిటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించినప్పటికీని సీజన్ దగ్గరికి వస్తున్నా కూడా రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి నకిలీ ప్యాకెట్లను ఏ విధంగా గుర్తించాలో... ప్రభుత్వం ఆమోదించిన ప్యాకెట్లను ఏ రకంగా గుర్తించాలో అవగాహన తెలిపాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి ఏదో అధికారుల నుండి ఆదేశాలు వచ్చాయి కాదని దుకాణాల్లో స్టాకులను పరిశీలించి చేతులు దులుపుకున్నారని రామడుగులో రైతాంగం అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. గతంలో కూడా రామడుగు మండలంలో పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు పట్టుబడితే కేసు నమోదు చేశారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఏమి దాగుందో అంతు చిక్కకుండా ఉన్నది. వానాకాలం సీజన్ రావడంతో దీన్ని క్యాష్ చేసుకున్నా కొందరు డీలర్లు లైసెన్సులు పొంది కంపెనీలకు చెందిన విత్తనాలను ముందు వరుసలో ఉంచి హిస్టరీ ఇచ్చిన ధరలు పెంచి రైతులకు అంటగడుతుంటారు. అలాగే ఆ విత్తనాలు కొనుగోలు చేయలేక ఇంత డబ్బు చెల్లించలేక ఇబ్బందులు పడే రైతాంగం ఆయా డీలర్లే ప్రత్యామ్నాయ విత్తనాలను చూపి దాత తక్కువగా ఉంటుందని ఆరకం ఈ రకం ఒకటేనని నమ్మబలికి నకిలీ విత్తనాలను అంటగట్టే ప్రయత్నం రామడుగు మండలంలో జరుగుతున్నదని రైతాంగం గగ్గోలు పెడుతున్నారు. ఏదేమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిదశలోని వ్యవసాయ సీజన్ రావడం ఒక కత్తి మీద సాముల మారింది అని చెప్పుకోవాలి. ఒకవైపు రైతు రుణమాఫీ హడావిడిలో రైతులు, అధికారులు ఉంటారు. మరోవైపు నకిలీ రాయుళ్లు వారి పనిలో నిమగ్నమై ఉంటారు. చేతులు కాలకముందే మండల అధికార యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తొలి దశలోనే నిగా ఉంచి నకిలీలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.



## భారత్, నేపాల్ సరిహద్దులో టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారత్–నేపాల్ సరిహద్దు ప్రాంతంలో నిర్వహించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కొంతమంది ఫెడరేషన్ ఉపాధ్యాయులు పశ్చిమ బెంగాల్,సిక్కిం రాష్ట్రాలను సందర్శించడం జరిగింది.పలు రైళ్ల రద్దు నేపథ్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లా కి రావడం లో ఏర్పడిన ఆలస్యం కారణముగా భారత్–నేపాల్ సరిహద్దులో ప్రాంతంలో టీపీటీఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దోర్నాల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బదులు ప్రారంభం అయ్యే నాటికి రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను నియమించాలని, నిలిచిపోయిన పదోన్నతులు,బదిలీల ప్రక్రియ ప్రారంభించాలని,పెండింగ్ లో ఉన్న ఆర్థిక బిల్లులను మంజూరు చేసి విద్యా రంగ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు,మహిళా కార్యదర్శి సంగెం మాలతి,సిరిసిల్ల మండల అధ్యక్షులు బూస రాజేందర్,సీనియర్ నాయకులు విద్యాసాగర్, గుండెల్లి రవీందర్, కేజీబీవీ జిల్లా కన్వీనర్ బొమ్మెన సుధారాణి,మైనారిటీ వింగ్ బాధ్యురాలు సంతపురి స్వప్న, గాజంగి కీర్తి మరియు లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ డిపో ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డులు




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో బుధవారం డిపో మేనేజర్ డిసిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. మార్చి, ఏప్రిల్– 2024 మాసానికి సంబంధించి కండక్టర్స్ బెస్ట్ ఈపీకే, డీజిల్ ఆదా చేసిన డ్రైవర్లను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆదర్శ ఉద్యోగులను అభినందించి ప్రశంసా పత్రంతోపాటు ప్రగతి చక్ర అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఉద్యోగులకు సూచించారు. సాధ్యమైనంత మేరకు ఆర్టీసీ సేవలను ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతూనే.. అన్ని ప్రాంతాలకు సమయానుకూలంగా నడిపించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి. సిహెచ్. వెంకటేశ్వర్లు, హుస్నాబాద్ డిపో ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## నరేందర్ కుటుంబానికి వినోద్ పరామర్శ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ కాపువాడకు చెందిన ఆరే కటిక సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిర్యాల్ కార్ నరేందర్ దశదినకర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారు పాల్గొని నరేందర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తదితరులు ఉన్నారు.